క్లుప్తంగా

స్థానిక ఎన్నికలకు ఐదుగురు సభ్యులతో కమిటీలు

జడ్చర్ల: స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికకు సంబంధించి కాంగ్రెస్ పార్టీలో మండలాల వారీగా ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీలను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జడ్చర్ల నియోజకవర్గం స్థాయి సలహా సంఘం కమిటీలో అశోక్‌యాదవ్, వెంకటేశం, నిత్యానందం, సర్ఫరాజ్, యాదయ్యను నియమించారు. అదేవిధంగా జడ్చర్ల మండలానికి సంబంధించి వెంకటయ్య, జనార్దన్ రెడ్డి, రాజుగౌడ్, తిరుమల్‌రెడ్డి, రవి, మిడ్జిల్ మండలానికి అల్వాల్‌రెడ్డి, సాయిలు, వెంకటయ్య, మల్లికార్జున్‌రెడ్డి, గౌస్, ఊర్కొండ మండలానికి వెంకటయ్యగౌడ్, తిరుపతిరెడ్డి, అయ్యూబ్‌పాష, మనోహర్‌రెడ్డి, రమేశ్ నాయక్, నవాబ్‌పేట మండలానికి రాంచంద్రయ్య, భూపాల్‌రెడ్డి, సురేష్, తులసీరాం, శర్మ, రాజాపూర్ మండలానికి శేఖర్‌గౌడ్, శ్రీనునాయక్, శ్రీశైలం, లక్ష్మయ్య, రమేశ్‌రెడ్డి, బాలానగర్ మండలానికి శంకర్‌నాయక్, ఆదిత్యారెడ్డి, దత్తు, నర్సింహారెడ్డి, నందీశ్వర్‌ను నియమించారు.అభ్యర్థుల ఎంపికకు సంబంధించి అక్టోబర్ 5 లోగా కమిటీలు నివేదికలను సమర్పించాలని సూచించారు.

ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు


ఎస్‌ఐ శివానందంగౌడ్

రాజాపూర్: రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థలకు సంబంధించి సోమవారం షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో మండలంలోని గ్రామాల్లో ఎన్నికల నియమావళి పాటించాలని రాజాపూర్ ఎస్‌ఐ శివానందంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో సభలు సమావేశాలు నిర్వహించుకోవాలంటే ముందుగా పోలీసులకు సమాచారం అందించి, అనుమతులు తీసుకోవాలన్నారు. ప్రార్థనా మందిరాలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఎటువంటి సభలు నిర్వహించకూడదని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

భజన పోటీలు



చిన్నచింతకుంట: దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని చిన్నచింతకుంట మండలంలోని కురుమూర్తి గ్రామంలో ప్రతిష్ఠించిన దుర్గామాత అమ్మవారి వద్ద ఉమ్మడి జిల్లా స్థాయి భజనపోటీలు సోమవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ పోటీలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 27 భజన బృందాలు తరలివచ్చాయి. ముందుగా చిన్నచింతకుంట మండలంలోని పర్దీపురం, మదనాపురం మండలం దుప్పల్లి గ్రామాలు పోటీలో తలపడ్డాయి.

బస్టాప్ కోసం ధర్నా



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పాతపాలమూరులోని అంబేడ్కర్ విగ్రహ సమీపంలో బస్టాప్ ఏర్పాటు చేయాలని స్థానికులు సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ బస్ స్టాప్ కోసం గతంలోనే ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ముడా చైర్మన్ కె.లక్ష్మణ్‌యాదవ్‌లతో పాటు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రాలు సమర్పించినా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. బైక్ షోరూంకు అడ్డం అవుతుందనే ఉద్దేశంతో దీని ఏర్పాటుకు అధికారులు ముందుకు రావడం లేదని వారు ఆరోపించారు. ఈ సమస్యను పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామన్నారు.

పిడుగుపాటుకు గేదె మృతి



జడ్చర్ల: మండలంలోని కిష్టంపల్లి గ్రామానికి చెందిన కావలి అలివేలుకు చెందిన గేదె ఆదివారం రాత్రి పిడుగుపాటుకు గురై మృతి చెందింది. గ్రామ శివారులో గల పశువుల పాక వద్ద పిడుగు పడడంతో గేదె మృత్యువాత పడిందని బాధితురాలు తెలిపారు. గేదె విలువ దాదాపు రూ.80 వేల విలువ ఉంటుందని, ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరారు. మాజీ సర్పంచ్ రామక్రిష్టారెడ్డి, పశువైద్య సిబ్బంది సాగర్ తదితరులు మాట్లాడుతూ బాధిత మహిళా రైతును ప్రభుత్వం నుంచి ఆదుకునేలా కృషి చేస్తామని తెలిపారు.


మైసమ్మ ఆలయంలో..


తిర్మలాపురంలో హోమం చేస్తున్న దంపతులు


జడ్చర్ల వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో..

సరస్వతీ.. నమస్తుభ్యం


అమిస్తాపూర్‌లో దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి దంపతులు


దేవరకద్రలో సరస్వతీదేవిగా..

సాక్షి, నెట్‌వర్క్: దేవీశరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఎనిమిదో రోజు దుర్గామాతను చదువుల తల్లి సరస్వతిదేవిగా అలంకరించి పూజలు చేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. విద్యార్థులు పుస్తకాలను అమ్మవారి ముందు ఉంచి ఆశీర్వాదం తీసుకున్నారు.

■ భూత్పూర్ మున్సిపాలిటీలోని అమిస్తాపూర్ సాక్షి గణపతి ఆలయంలో ప్రతిష్ఠించిన దుర్గామాతను సోమవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. అర్చకులు రవిశంకర్ పూర్ణకుంభంతో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ఘన స్వాగతం పలికారు. భూత్పూర్, మండలంలోని వివిధ గ్రామాలల్లో దుర్గామాత సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

■ దేవరకద్ర వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని సరస్వతిదేవి అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సామూహిక కుంకుమార్చన చేశారు. ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయ ఆవరణలో పలువురు దంపతులు వ్రతాలు నిర్వహించారు. దళితవాడలో ప్రతిష్ఠించిన దుర్గామాతకు, ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో వాసవీమాతకు ఘనంగా పూజలు చేశారు. లక్ష్మీపల్లి కనకదుర్గా ఆలయంలో అమ్మవారిని సరస్వతీదేవిగా అలంకరించారు.

■ నవాబుపేట మండలంలోని మైసమ్మ ఆలయంలో దుర్గాచండీ హోమం నిర్వహించారు. హైకోర్టు రిటైర్డ్ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మార్కెట్ చైర్మన్ లింగం, కాంగ్రెస్ జిల్లా నాయకులు దుశ్యంత్ రెడ్డి, ఆలయ చైర్మన్ జగన్‌మోహన్‌రెడ్డి, ఈఓ నర్సింహులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య, శ్రీకాంత్‌శర్మ, గోపాల్, మల్లేష్, నర్సింహులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

■ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జేపీఎన్‌సీ ఇంజినీరింగ్ కళాశాలలో ఉన్న సరస్వతి దేవి విగ్రహానికి కళాశాల చైర్మన్ రవికుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సంధ్యారాణి, కంట్రోలర్ సందీప్‌కుమార్, సాయితేజ, రాజేష్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

■ నవాబుపేట మండలంలోని పర్వతాపూర్ మైసమ్మ సోమవారం జ్ఞానసరస్వతీ దేవిగా భక్తులకు ధర్శనం ఇచ్చారు.

■ జడ్చర్ల పట్టణంలో వివిధ మండపాల్లో ప్రతిష్ఠించిన అమ్మవారు సరస్వతిదేవీ దర్శమిచ్చారు.

■ కొకుంట్ల మండలంలోని తిర్మలాపురం ఆట కట్ట వద్ద ప్రతిష్ఠించిన అమ్మవారు సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. 20 మంది దంపతులతో హోమం, పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.


దేవరకద్ర వాసవీమాత ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మహిళలు


పర్వతాపూర్‌లో..

సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ


జిల్లాకేంద్రంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న సుప్రభాత హెల్త్‌క్లబ్ సభ్యులు

మెట్టుగడ్డ: జిల్లా కేంద్రంలోని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్లు కార్యాలయం ఆవరణలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వ హించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోని మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సబ్ రిజిస్ట్రార్ సంధ్య, సీనియర్ అసిస్టెంట్ కృష్ణవేణి పాల్గొన్నారు.

జడ్చర్ల: మున్సిపాలిటీ పరిధిలోని నల్లకుంట మినీ ట్యాంక్‌బండ్ వద్ద సోమవారం బతుకమ్మ వేడుకలు కోలాహలంగా నిర్వహించారు. విద్యుద్దీపాల వెలుగులతో పాటు బాణాసంచా పేలుళ్ల మధ్య బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అంతకుముందు వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం, ఇతర ప్రాంతాల నుంచి మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా నల్లకుంటకు చేరుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి వేడుకలకు హాజరై మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ క్రీడలు: తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ అని సుప్రభాత్ హెల్త్ క్లబ్ కన్వీనర్ జి. పాండురంగం అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర కళాశాల మైదానంలో సుప్రభాత్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ బతుకమ్మ పాటలు ఆడి పాడారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు శంకరయ్య, రమేష్, చందర్ దూత్, కానుగడ్డ యాద య్య, భీమ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, లక్ష్మి, సుగుణ, సృజన, మహేంద్ర, బాలమణి తదితరులు పాల్గొన్నారు.


నవాబుపేటలో..

నవాబుపేట: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్‌కుమార్‌తో, సిబ్బంది శ్రీనివాస్, రాఘవేందర్, శరభలింగం, రాములు పాల్గొన్నారు.


పాత పాలమూరులో..


జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో..

రైతులకు పరిహారం ఇచ్చి ఆదుకోండి

మహబూబ్‌నగర్ రూరల్: మండలంలోని దివిటిపల్లి శివారు 372, 417, 423, 425 సర్వేనంబర్లలో భూమిని రైతుల నుంచి గత ప్రభుత్వం బలవంతంగా స్వాధీనం చేసుకొని, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, మెడికల్ కళాశాల భవనం నిర్మించిందని యువజన కాంగ్రెస్ మహబూబ్‌నగర్ అసెంబ్లీ మాజీ అధ్యక్షుడు జె.చంద్రశేఖర్ ఆరోపించారు. వాటికి సంబంధించి నష్టపరిహారం ఇవ్వకపోవడంతో రైతులు కోర్టును ఆశ్రయించారన్నారు. హైకోర్టు విచారణ చేసి భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని తుది తీర్పు ఇచ్చిందని, ఆ ప్రకారం రైతులకు పరిహారం చెల్లించాలని కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో అధికారులను కలిసి వినతిపత్రాలు ఇచ్చామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జంగయ్య, ఆంజనేయులు, కృష్ణయ్య, యశోద, జంగమ్మ, నరేష్, బాలకృష్ణ, చెన్నయ్య, సంజన, శేఖర్, రవి, ఆర్.వెంకటమ్మ, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.


మహబూబ్‌నగర్ అర్బన్ డిప్యూటీ తహసీల్దార్ దేవేందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

‘ఎల్‌ఓసీ చెక్కుల పేరిట కండువా కప్పడం సరికాదు’


యాదమ్మకు బీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మనిమోని సత్యనారాయణ

భూత్పూర్: ఎల్‌ఓసీ చెక్కుల పంపిణీ పేరిట కాంగ్రెస్ కండువా కప్పడం సరికాదని మత్స్య సహకార సంఘం ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు మనిమోని సత్యనారాయణ ఆరోపించారు. సోమవారం గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ కార్యకర్తలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పోతులమడుగులో మనిమోని సత్యనారాయణ మాట్లాడుతూ మాజీ ఎంపీటీసీ రమేష్ చందర్, పోలీసు వెంకట్‌రెడ్డితో పాటు చంటి, యాదమ్మ, సాయి, రాజు దేవందర్, హుస్సేన్, అంజయ్య, వేణు ఆదివారం ఎల్‌ఓసీ చెక్కుల కోసం వెళ్తే కాంగ్రెస్ కండువా కప్పారని, తాము బీఆర్‌ఎస్ పార్టీ నాయకులం, కార్యకర్తలం అన్నా పట్టించుకోకుండా కండువా కప్పారని ఆయన మండిపడ్డారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ సత్తా చాటుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గౌరైె కాపురుల సంఘం జిల్లా డైరెక్టర్ కోట్ల రాములు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కృష్ణయ్య, మనిమోని వెంకటేష్, ఆశన్న, అంజన్న, శ్రీనివాసులు, ఎల్లేష్, కేశవులు, బక్కన్న తదితరులు ఉన్నారు.

శంకరాయపల్లి తండాకు సర్పంచ్ అభ్యర్థి కరువు


శంకర్‌పల్లితండా జీపీ వ్యూ (ఫైల్)

- ఎస్టీ మహిళకు కేటాయింపు
- పేరుకే తండా.. పంచాయతీ మాత్రం శంకరాయపల్లి
- 8 వార్డులకు గానూ కేవలం 4 వార్డులకే ఎన్నికలు

జడ్చర్ల టౌన్: అధికారులు చేసిన తప్పిదం శంకరాయపల్లితండా పంచాయతీకి శాపంగా మారింది. పంచాయతీ పేరు శంకరాయపల్లితండా అయినప్పటికీ ఉండేది మాత్రం శంకరాయపల్లి గ్రామం. గ్రామంలో కేవలం 65 ఓట్లు మాత్రమే ఉన్నాయి. అధికారులు సోమవారం విడుదల చేసిన సర్పంచ్, వార్డు స్థానాల రిజర్వేషన్లు గ్రామంలో అయోమయం కలిగిస్తున్నాయి. సర్పంచ్ ఎస్టీ మహిళకు కేటాయించగా.. 8 వార్డుల్లో 2 ఎస్టీ మహిళ, 2 ఎస్టీ అన్‌రిజర్వుడు, ఒక వార్డు అన్‌రిజర్వుడు, 2 బీసీ మహిళ, ఒకటి బీసీ అన్‌రిజర్వుడుకు కేటాయించారు.

తండా మున్సిపాలిటీలో విలీనం

2018లో అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం తండాలను పంచాయతీలు ఏర్పాటు చేసింది. ఆ సమయంలో జడ్చర్ల మేజర్ గ్రామపంచాయతీలో ఉన్న శంకరాయపల్లి తండాను నూతన పంచాయతీగా మార్చారు. అనుబంధ గ్రామంగా శంకరాయపల్లిని చేర్చారు. అయితే ఇదే సమయంలో శంకరాయపల్లి తండాను జడ్చర్ల మున్సిపాలిటీలో విలీనం చేస్తూ అప్పటి అధికారులు నిర్ణయం తీసుకున్నారు. దీంతో పేరుకు శంకరాయపల్లితండా పంచాయతీ అయినప్పటికీ అనుబంధ గ్రామం శంకరాయపల్లిని తండా పంచాయతీగానే కొనసాగుతోంది. 2019లో రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక ఎన్నికలు పూర్తయినా.. శంకరాయపల్లితండా గ్రామ పంచాయతీ గడువు పూర్తి కాకపోవటమే ఎన్నికలు నిర్వహించలేదు. ఆ తరువాత ఉప ఎన్నికలు నిర్వహించకపోవటం, ప్రభుత్వం కార్యదర్శి, ప్రత్యేక అధికారి పాలన కొనసాగించారు. ఇన్నాళ్లకు ఎన్నికలు నిర్వహించే అవకాశం వచ్చినప్పటికీ సర్పంచ్, నాలుగు వార్డు స్థానాలు ఖాళీగా ఉంచాల్సిందే.

సర్పంచ్, వార్డు స్థానాలకు..

పేరుకు తండా పంచాయతీ అయినప్పటికీ శంకరాయపల్లి గ్రామమే పంచాయతీగా కొనసాగుతుంది. గ్రామంలో మొత్తం 87 మంది జనాభా ఉండగా.. కేవలం 65మంది ఓటర్లు ఉన్నారు. వీరంతా యాదవ కులానికి చెందిన వారే కావటం విశేషం. దీంతో సర్పంచ్ ఎస్టీ మహిళకు రిజర్వు కావటం వల్ల పోటీ చేసే అభ్యర్థులు లేరు. అలాగే నాలుగు ఎస్టీ వార్డు స్థానాలకు సైతం నిర్వహించలేకపోతున్నారు. మిగిలిన 4 వార్డుల్లో ఒక అన్ రిజర్వుడు, మూడు బీసీలకు కేటాయించారు. నాలుగు వార్డుల్లో గెలిచిన వారిలో ఒకరు ఉపసర్పంచ్‌గా ఎన్నికై ఐదేళ్లపాటు పాలన కొనసాగించాల్సిందే. కేవలం 4 వార్డు సభ్యులతో పాలన సాగించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి పంచాయతీ ఇదే కావటం గమనార్హం.

‘ఇతరులకు బెస్త కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వొద్దు’



జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): బెస్త (గంగపుత్ర) కాని ఇతర కులాల వారికి తమకు చెందిన సర్టిఫికెట్లను ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా బెస్త గంగ పుత్ర సంఘం అధ్యక్షుడు చెర్క అంజయ్య కోరారు. ఈ మేరకు సోమవారం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కులంతో వారసత్వం లేకున్నా కొందరు అక్రమ పద్ధతిలో తమకు చెందాల్సిన బీసీ ఏ సర్టిఫికెట్లను పొందుతున్నారని, వారికి అధికారులు సహకరిస్తున్నారని ఆరోపించారు. దీంతో నిజమైన గంగ పుత్రులకు నష్ట జరుగుతుందని, విద్య, ఉద్యోగాల్లో తమకు రావాల్సిన అవకాశాలను వారు తన్నుకుపోతున్నారని వాపోయారు. వెంటనే గంగ పుత్రులు కాని వారికి బీసీ ఏ క్రమ సంఖ్య 1 సర్టిఫికెట్లను జారీ చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి నరేందర్, నాయకులు వేణుగోపాల్, పెంటయ్య, యాదయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

‘సాంఘిక దురాచారాలు విడిచిపెట్టాలి’

భూత్పూర్: మున్సిపాలిటీలోని అమిస్తాపూర్‌లో ప్రజా భద్రత-పోలీసు బాధ్యత కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం ఎస్ఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కళాజాతా ప్రదర్శన నిర్వహించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ చేయడంతో పాటు చట్టాలపై అవగాహన కల్పించడం, నేరాల నివారణకు ప్రజలను చైతన్యవంతం చేయడం వంటి అంశాలను కళాజాతా బృందం సభ్యులు వివరించారు. నేటి యువత ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగులు, లోన్ యాప్, వివాహేతర సంబంధాలు, లైంగిక వేధింపులు, ప్రేమ పేరుతో వంచన, మానవ అక్రమ రవాణాపై అవగాహన కల్పించారు. డ్రగ్స్, గంజాయి, మద్యం, పేకాట జీవితాలను నాశం చేస్తాయని, అనవరమైన వీడియోలు, ఫొటోలు సెల్‌ఫోన్‌లో ఫార్వర్డ్ చేయరాదని సూచించారు. రోడ్డు భద్రత పాటించాలని, మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం సభ్యుడు వరప్రసాద్, సురక్ష కళా బృందం సభ్యులు డి.రాములు, బి.జగదీశ్, శివరాములు, బాలరాజ్ పాల్గొన్నారు.

ఇల్లు కూలిన బాధితురాలికి ఇందిరమ్మ ఇల్లు


లక్ష్మీబాయికి ప్రొసీడింగ్ కాపీ అందిస్తున్న నాయకులు

నవాబుపేట: మే నెలలో వచ్చిన అకాల వర్షాలకు ఇల్లు కూలి నిరాశ్రయులయిన నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ లింగం తెలిపారు. సోమవారం మండలంలోని కాకర్‌జాల్‌తండాకు చెందిన బాధితురాలు లక్ష్మీబాయికి ప్రొసీడింగ్ అందించారు. ఈ సందర్భంగా ఇల్లు కూలిన విషయాన్ని తండాకు చెందిన సంతోష్‌నాయక్ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డికి తెలియజేశారు. దీంతో స్పందించి ఎమ్మెల్యే బాధితురాలికి ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయించారని కార్యకర్తలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్‌గౌడ్, సంతోష్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, శంకర్‌నాయక్, భాస్కర్, గోవింద్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

జీఎస్టీ తగ్గింపుతో ప్రతి ఇంట్లోకి కొత్త వస్తువులు


మాట్లాడుతున్న పాండురంగారెడ్డి

పాలమూరు: కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపుతో పేదల కలలు నెరవేరుతున్నాయని, ప్రధాని ఏం నిర్ణయం తీసుకున్నా విమర్శించడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని బీజేపీ జీఎస్టీ జిల్లా కన్వీనర్ పాండురంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా బీజేపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. యూపీఏ ప్రభుత్వం ఉన్నప్పుడు వ్యాట్ విధానం వల్ల దేశంలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కొక్క పన్ను విధానం ఉండేదని, ప్రధాని మోదీ వచ్చిన తర్వాత ఒకే దేశం ఒకే పన్ను విధానాన్ని తీసుకురావాలనే సంకల్పంతో జీఎస్టీ తీసుకొచ్చారన్నారు. దీనివల్ల ఏ రాష్ట్రంలో అయినా వస్తువు కొనుగోలు చేసిన ఒకే విధమైన పన్ను కట్టే విధానం కొనసాగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజుగౌడ్, గాల్‌రెడ్డి, సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలుస్తాం


మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి

మహబూబ్‌నగర్ రూరల్: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో విజయం సాధిస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి మేలు జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రతినెలా సన్న బియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు సౌకర్యం, గ్యాస్ సబ్సిడీ ద్వారా రూ.3 వేల వరకు మేలు జరుగుతుందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త చురుకుగా పని చేయాలని, ప్రతిఒక్క గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో అన్నీ స్కాంలేనని, బతుకమ్మ చీరలు కూడా తక్కువ నాణ్యతవి పంపిణీ చేశారని ఆరోపించారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గూడెం రామచంద్రయ్య, మాధవరెడ్డి, గోవింద్ యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పంపిణీ



భూత్పూర్: మున్సిపాలిటీలోని 9వ వార్డులో సోమవారం భారత ప్రధాని నరేంద్రమోదీ పుట్టిన రోజును పురస్కరించుకొని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వి.సుదర్శన్‌రెడ్డి ఇంటింటికీ మామిడి మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీనివాసులు, హరినాథ్‌గౌడ్, రవీందర్, గొడుగు ఆంజనేయులు, మహేష్, సదానంద్, గూటం శ్రీను తదితరులు ఉన్నారు.